# భయం

రచన :
"విశ్వశ్రీ"

ఒరే విశ్వా! నువ్వు ఎన్నైనా చెప్పు!

నాకు దెయ్యాలు ఉన్నాయి అంటే నమ్మకము లేదు! ఒకవేళ ఉన్నాయనుకో? అవంటే నాకసలు భయంలేదు! అన్నాడు మోహన్.

'లేకపోవడమేమిటిరా' నీ తలకాయ! దెయ్యాలు ఉన్నాయి! అన్నాను నేను.

లేవు! ఖండితముగా చెప్పేశాడు వాడు.

లేనంటే ఒప్పుకోను! మొన్న ఒకరోజున విశాఖ పట్నంలో ఆడుతున్న కులగోత్రాలు సినిమాకొత్తదికదా? చూ. లనే ఇంట్రస్టతో ఒకపది మంది ఫ్రెండ్సు సైకిల్సుపై బయలు దేరాము. ఇక్కడ సరిగ్గా ఏడుగంటలకు సైకిల్సు ఎక్కి జోరుగా త్రొక్కుతూ విశాఖ పట్టణము చేరేసరికి సరిగ్గా మూడుగంటలు పట్టింది. సెకండు షో సినిమా వదలగానే బయలు దేరాము. సగం త్రోవలోకి వచ్చేసరికి ఒంటిగంట అయింది. రోడ్డంతా నిర్మానుష్యంగా వుంది. అమావాస్యే మోకారు చీకటి. మా సైకిల్సు లైట్లకాంతే తప్ప మరేదిలేదు. రోడ్ల ప్రక్క చెట్లు దెయ్యాల్లా తలలు విరియబోసుకొని చూపరులకు భీతి గొలుపుతున్నాయి. సినిమా విషయాలు మాట్లాడుతూ సైకిల్సు జోరుగా త్రొక్కుతున్నాము. అలా కొంత దూరం వచ్చేసరికి ఒక పెద్ద చింత చెట్టునుండి మా పైనుండి అగ్నిరాలింది. రమేష్ ఇది చూచి వూరుకోక "ఇది దెయ్యం పనేరా!" అన్నాడు. మాకు దాంతో చచ్చేభయం గల్గింది. గుండెలు గుభేలుమన్నాయి. వాడు ఊరుకోక మానాన్నగారు చెప్పుతూండేవారు. ఇటు ప్రక్క దెయ్యాలు ఉన్నాయనిరా? అన్నాడు. మాకు మరింత భయంగల్గింది. శరీరాలు గజగజ వణకిపోతున్నాయి. చెమట్ల పట్టేసున్నాయి. నోటమాట పెగలిరాలేదు. కాళ్లు తడబడతూ సైకిల్సు స్పీడు తగ్గిపోయింది. ప్రాణాలు అరచేతిలో ఉంచుకోని ఉన్నాము. "చచ్చాంరా భగవంతుడా!" నేరకపోయి వచ్చాము అనుకొన్నాము. మొండి ధైర్యంతో సైకుల్సు త్రొక్కుతూనే వున్నాము. ఇంకో చెట్టు వద్దకు వచ్చేసరికి "ఒహో! ఆగండి! అని కేక వినిపించేసరికి గుండెలు ఝల్లుమన్నాయి. ఇక చూసుకో మా అవస్థ వర్ణింప శక్యంగాదు. అందరూ సైకిల్సు త్రొక్కు తూనే వున్నారు. కాని అచెట్టువద్దనుండి ముందుకు కదలలేకపోయాం. అంటే "దెయ్యం" మమ్మల్ని ఆపేసింది. ఆపేసినట్లు మాకు తెలీదు. త్రొకుతున్నామనే అనుకున్నాము. అలా గంట గడిచేసరికి సైకిల్సు ముందుకి కదిలాయి. ఎవరి ప్రాణం పై వారికి తీపిగాబోలు మమ్మల్ని అలా చేయనిచ్చింది. శరవేగముతో త్రొక్కుతూ వచ్చేశాము. ప్రత్యక్షంగా చూసి వారంరోజులు మంచము పట్టి అనుభవించిన మాకంటే నీకు ఎక్కువ తెలుసా? ఇప్పుడేనా నమ్మతావా? అన్నాను. చచ్చినా నమ్మను! ఇదో కోతలా వుంది! అదే నాకు జరిగేలావుంటే స్వయంగా, మీలా పిరికి పందల్లా భయపడేవాడ్ని కాదు, దెయ్యం దగ్గరికి వెళ్ళతాను. అన్నాడు ధైర్యంగా.

సరే చూస్తావా? నీకు భయం కల్గిస్తాం! దెయ్యాలున్నాయని ఋజువు చేస్తా! అన్నాడు.

సరే చెయ్యండి! విజయంమనదే! అన్నాడు మోహన్ గర్వంగా. నేను ఫ్రండ్సుని కలుసుకోని వీడిగురించి చెప్పాను "విశ్వా" వీడిమాటలకేం గాని; వాటిదగ్గరకు వెళ్ళాడో వీడి పని పైసలా! అందుచేత మనమే నాటకమాడదాం అని అన్నారు.

సరే! అన్నాను.

ఇది జరిగి వారంరోజులు గడచిపోయాయి! మోహన్ అప్పుడే నాతో వాదించిన సంగతే మరచిపోయాడు.

రాత్రి పన్నెండు గంటలు అయింది. నేను ఫ్రండ్సు అంతా కలసి మోహన్ ఇంటికి వెళ్ళాము. కిటికిలో నుండే బ్యాటరీ లైటు వేశాము. వాడు నిద్రపోతున్నాడు. ఇదే మంచి సమయమనుకోని ఫ్రండ్సు వాడి గదిలోకి ప్రవేశించారు, నేను కిటికి దగ్గర నిలబడి వాడికి గట్టిగా తగిలేలాల "రాయ" విసరాలి. ఇదేనా పని. రమేష్ మెల్లగా విజిల్ వేశాడు, "ఠపీ" మని రాయతో వాడ్ని కొట్టే సరికి త్రుళ్ళిపడి లేచాడు. ధైర్యంతో లైటు వెయ్యబోయాడు మిత్రులు మైన్ ఆఫ్ చేశారు. లైట్లు వెలగలేదు. వాడి చూపు తిన్నగా వెళ్ళి గదిలో ఉన్న అటక పైనుండి తెల్లని ముసుగు వేసుకోని, బుర్రకు కుండ, సున్నపు బొట్లతో దానిపై చిన్న దీపంతో మెల్లగా, దిగటంతో వాడి ప్రాణాల ఆగినంత పనైంది. గజగజ వణికి పోసాగాడు ఆ ఆకారం దగ్గరికి వస్తూయున్నా కొలది ఆపాద మస్తకం వణుకుతుయున్నాడు. వాడి అవస్థ చూసేసరికి ఫ్రండ్సు అంతా నవ్వేసరికి; అది దెయ్యంపనే అనుకోని "కెవ్వున కేక వేసి" వెనక్కు విరుచుకు పడిపోయాడు.

మేమంతా చడేచప్పుడు లేకుండా ఇళ్ళకు పారిపోయాము. మర్నాడు మోహన్ ఇంటికి వెళ్లే సరికి మనిషికి జ్వరం కప్పుకోని పడుకున్నాడు. మేము ఏమీ ఎరగనట్లు వెళ్ళి "ఏరా మోహన్!" అని పలకరించాము. నీరసంగా వాడు "రండి!" ఏముంది? దెయ్యం పనిరా! విశ్వం! దెయ్యాలు లేవు అవి కనపడితే దగ్గరకి వెళతానన్నాను; భయంలేదు అన్నాను. అనినవాడినే ఇలా తెచ్చుకున్నాను అన్నాడు.

ఏం? జరిగింది? అన్నాము నంగనాచుల్లా.

రాత్రి ఇంట్లో అటకపై నుండి దెయ్యం దిగిందిరా! దగ్గరకి వచ్చేసరికి మనిషిని కొయ్యబారి క్రిందకు పడిపోయాను. తెల్లవారే సర్కి జర్వం తెచ్చుకున్నాను. అన్నాడు మోహన్. దెయ్యాలు అంటే నీకు నమ్మకం లేదు కాబోలు? ప్రశ్నించాను నేను పూరుకోక.

స్వయంగా చూచిన తరువాత లేదంటే ఎలా కుదురుతుంది. నేనెంతో ధైర్యవంతుడ్ని అనుకున్నాను.! అన్నాడు నీరసంగా.

ఆవిధంగా వాడికి దెయ్యాలు ఉన్నట్లు; భయం కలగెటట్లు చేశాము. మోహన్ సరిగ్గా ఇరవైరోజులు మంచము పట్టాడు. జర్వంనుండి తేరుకోగానే ఈ ఏర్పాటు అంతా చేసి వాడ్ని భయం పెట్టింది మేమే అంటే నమ్మలేకపోయాడు. వాడి అపనమ్మకానికి మాకు నవ్వు వచ్చింది. ఆరోజు అంతగా ఉబ్బులు కొట్టిన వాడిలా మారాడు. అంటే దానికి కారణం మేము.

Edited and Published by A. N. Raghavachar, No, 32, Krisnappa Naick Tank St., Madras-1
Printed by V Kuppuswamy Chetty, Bharathamatha Press, No. 39 AndersonSt., Madras-1